



## 1

రిఫరెన్సు నం. 3 ఏ/3ఏ/25

పోస్టాఫీసు,
తంబిరెడ్డిపాళెం.
5 ఏప్రిలు 1969.

గౌరవనీయులు శ్రీ జిల్లా పోస్టుమాస్టరు సన్నిధికి,
జిల్లా పోస్టాఫీసు,
పినాకినీ నగరం,

అయ్యా !

విషయం : మూషికములు - దాడి - నష్టము - మార్జాలములు - అవసరము.

ఈ పోస్టాఫీసు పక్కనే వుండుకొన్నటువంటి మురుగు కాలువ పరిసర భూములనుంచి అనుమతి లేకుండా విశృంఖలంగా ఆఫీసులో ప్రవేశించినటువంటివై, కాగితములను, జాబులను, దుస్తులను సయితం కలతపెట్టి, మూషికములు మాకు మహా ఇబ్బందిని కలిగించుచున్నవని తెలుపుకొనుటకు ఆనందపడుచున్నారము ; రకరకములయినటువంటివీన్నీ, విషపూరితము లయినటువంటివీన్నీ భక్ష్య భోజ్య, లేహ్య, చోష్యాదులను పరచిపెట్టి పొంచి పొంచి తదేక దీక్షతో అహో రాత్రములున్నా కాపున్నప్పటికీన్నీ, సత్ప్రయోజనమేదీన్నీ సిద్ధించినది గాదని మనవి చేయుటకు విచారపడుచున్నాము. ఇంతలో అసమాన శేముషీ ధురంధరులగు మా సబ్-పోస్టు మాస్టరు వారికి విముక్తి మార్గము హఠాత్తుగా స్ఫురించినందులకు గర్వపడుచున్నారము. 2 (అక్షరాలా రెండు) మార్జాల రాజంబులను సముపార్జించి భోజనమును విశ్రామమును తక్కుంగల సదుపాయంబులను సమకూర్చినచో, ఇవి సదరు మూషికంబులకు అగర్భ శత్రువులనుమాట జగద్విదితమే గనుక, ఈ మహా విపత్కర పరిస్థితి తొలగి చనునని మేము నమ్ముచున్నారము. పై కారణములన్నింటినీ పురస్కరించుకొని, మా చెప్పబడినటువంటి మార్జాలముల సముపార్జన సంతర్పణ సంపోషణేత్యాది మహాయజ్ఞంబునకు వలయు నిధిని, మండలాధికారులు మంజూరు చేయుదురుగాతయని, సహస్రానేక సాష్టాంగ ప్రమాణంబులాచరించి, తమ ఘనమును మిక్కిలి ప్రార్థించుచున్నారము.

(సం) మాటల మల్లారావు,
పోస్టుమాస్టరుకు బదులుగా.

## 2

రిఫ 543 బి/671/844

జిల్లాపోస్టాఫీసు,
పినాకినీ నగరం
20 ఏప్రిల్ 1969

గౌరవనీయులైన శ్రీశ్రీఆంధ్రరాష్ట్ర పోస్టుమాస్టర్ జనరల్‌వారి పాదారవిందముల సన్నిధికి —
రాష్ట్ర ప్రధాన పోస్టాఫీసు,
హైదరబాద.

అర్య మహాశయా,

విషయం :
మూషికములు, మరియు మార్జాలములు.

ఈ జిల్లాకు చెందిన తంబిరెడ్డిపాలెంలో వుండుకొన్న పోస్టాఫీసులో వుండుకొన్న పోస్టుమాస్టరు స్థానంలో వుండుకొన్న సబ్-పోస్టు మాస్టరు హోదాలో వుండుకొన్న శ్రీమాటలమల్లారావుగారు, సదరు గ్రామంలోవుండుకొన్న పోస్టాఫీసులోవుండుకొన్న గదిలో వుండుకొన్న కాగితములను, జాబులను, దుస్తులను రూపుమాపగోరి మూషికంబులదండు విచ్చలవిడిగానున్నూ, మరియు నిర్భయముగానున్నూ దాడి సాగించి మహా విపత్కర విపరీత పరిస్థితిని సృష్టించుచున్నవనిన్నీ; పై కారణముల చేత, వ్యాఘ్రజాతికి చెందినటువంటివీన్నీ, పుష్టికరదేహము, పదునైన నఖము, తీక్షణమైన చూపులు, గండు మీసములు, భయసంధాయకంబులైన పళ్లవరుసలు గలిగినటువంటివీన్నీ ఉత్తమ జాతి మార్జాల శేఖరంబులను 2టిని(అక్షరాలరెండింటిని) కొనుటకున్నూ, పెంచి పోషించుటకున్నూ, యుద్ధసన్నద్ధంబుల నొనర్చుటకున్నూ అగు మొత్తమును జరూరుగా మంజూరు చేయవలసినదిగా, తన 3ఏ/3ఏ/25/తే. 5-4-1969 ది మెమోలో సవిస్తరముగా మాకు మనవి చాయగా, తమ గౌరవనీయ

త్వరలో
మీ అభిమాన పత్రిక
ప్రగతిలో
మీ జాబులకు
మహాకవి శ్రీశ్రీ
సమాధానాలిస్తారు

ఘనముకు సదరు మెమోను దాఖల్ చాయడమైనది.

(సం) దొంకతిరుగుడు బంకాజీ,
పినాకినీ మండల ప్రధాన పోష్టుమాస్టరు.

3

లిఖ - 56794/278944 సి సి./27945
అంధేరా రాష్ట్ర ఇన్స్పెక్టరు
జనరలాఫ్ పోస్ట్ అండ్ టెలిగ్రాఫు ఆఫీసు
హైదరాబాద
20 మే 1968.

మహా ఘనత వహించిన తంతె/మరియు తపాలా
శాఖామాత్యుల శ్రీ పావరాజీవంబులకు.

నయా దహిలీ.

మహాఘనత వహించిన మహామాత్యపుంగవా,

విషయం. మూర్జాల. మూషికంబులు

ఈ రాష్ట్రంలోని పినాకినీ మండలంలోని తంబిరెడ్డి పాళెం గ్రామాన ఉన్నట్టి పోస్టాఫీసు సెండ్రి సబ్ పోస్టు మాస్టరు నసిరాఫీసున మూషికముల దండయాత్ర కారణంగా, మ. ఘ. వ. ప్రభుత్వం వారి మహాశాఖకు సంబంధించిన కొంత ఉత్తరప్రత్యుత్తరములు, మనియార్డర్లను గూడ నమిలి ఘోర మహత్తర విపత్కర పరిస్థితి సంభవించియున్నదని, తనపై అధికారుల ద్వారా, ఘనత వహించిన మాకు మనవి చేసుకొని యున్నాడు. మ. ఘ. వ. ప్రభుత్వం వారి తపాలాశాఖకు సంభవించియున్న ఈ అపాయమును సకాలమున నిర్మూలించుటకై, సదరు ఆఫీసు పోషణ కింద ఏడు (అక్షరాలా ఏడు) మూర్జాల శిరోమణులను ఉంచుటకు మొత్తమును మంజూరు చేయుటకు సదరు పోస్టాఫీసును టెక్నికల్ ఉపసంఘము వారు తణిఖీ చేయగలందులకు తమను మ. ఘ. వ. అనుమతిని జరూరుగా వేడుచున్నాడను.

ఆర్థిక నిపుణుల మేధ గణిత ఫలితముగా సదరు కార్యనిర్వహణకు రు. 70/ లు (అక్షరాలా డెబ్బది రూప్యములు) వ్యయమగునని అంచనా వేయబడినది. ఈ మొత్తము దుబారా కాబోదని నేను తమకు హామీ ఇచ్చుచున్నాడను చిత్తగించవలెను.

మా. ఘ. వ. అమాత్యవర్యుల భృత్యుడు.
(సం) గోరి పేరి శాస్త్రులు.
రాష్ట్ర పోష్టుమాస్టరు జనరల్
హైదరాబాద కు బదులుగా.

4

లిఖ 444334/2498 ఏ ఏ బి/4914215
మీ 56°494/278944సి సి/27945/
తే 30.5.1968ది

తంతెతపాలామంత్రి కార్యాలయము
నయాదహిలీ
27 జూన్. 1968

అంధేరారాష్ట్ర పోష్టుమాస్టరు జనరల్‌గార్కి,
హైదరాబాద.

అయ్యా!

విషయం మూర్జాలాలుకు నివేదించినారు.

పై కార్యాలయం టెక్నికలోపసంఘంవారికి తంబిరెడ్డిపాళెం పోస్టాఫీసును అతిత్వరలో తణిఖీ గావించి సదరు మహా విపత్కర పరిస్థితిని సమూలముగ నిర్మూలించుటకు ఉత్తరువు జారీ చేయనది. మరియు సదరు తంబిరెడ్డిపాళెం పినాకినీ మండలం - అంధేరారాష్ట్రం పోస్టాఫీసువారి సాంవత్సరిక నిధికింద రు 70/ లు (అక్షరాలా డెబ్బది రూపాయలు) 2 స్తు (లక్షరాలా రెండు) మూర్జాల నింహాంబుల సముపార్జన, సంరక్షణ సంపోషణేత్యాదికములు లయినటువంటి వైయుండు కొన్నట్టి సమస్త కార్యకలాపములకు మంజూరు చేయబడినవి. స్టేటుబ్యాంకి హైదరాబాద శాఖాలయంలో సదరు మొత్తము ప్రత్యేక మనీయార్డరు రూపేణా మీచే పొందబడగలరు. నడుచుచున్న సంవత్సరమునకు అగు ఆయవ్యయపట్టిక సాంవత్సరిక నివేదికతోసహా అనతికాలమున మాకు పంపబడుటకు అంధేరీరాష్ట్ర తంతెతపాలాశాఖ ఇన్స్పెక్టరు జనరలు వారిచే శ్రద్ధ వహింపబడవలెను.

(సం) సుబ్బర మణియం సుబ్బరామన్
తంతెతపాలాశాఖామంత్రికి బదులుగా.

5

ఇస్టేట్‌బాంక్ హైదరాబాద్,
14 జూలై 1968.

గౌరవనీయులు శ్రీ అంధేరా రాష్ట్ర పోష్టుమాస్టరు జనరలువార్కి,
హైదరాబాద్.

అయ్యా!

శ్రీ మూర్జాలాలుకు చెల్లించవలసినదిగా మా కార్యాలయానికి మ. ఘ. వ. తంతె తపాలా మంత్రి కార్యాలయంనుండి ప్రత్యేక మనీయార్డరు రూపేణా రు. 70/ లు (అక్షరాలా డెబ్బది రూపాయలు) అందినట్లు రాష్ట్ర పోస్టల్‌శాఖ వారికి తెలియచేయడమైనది.

(సం) జె. బిహారీమల్.
చీఫ్ కేషియర్‌కు బదులుగా.

6

డైరెక్టరు కార్యాలయం,
ఆంధ్రరాష్ట్ర ప్రధాన పోస్టాఫీసు
హైదరాబాద్.

శ్రీ స్టేట్ బ్యాంక్ చీఫ్ కేషియర్‌గార్కి,
హైదరాబాద్.

అయ్యా!

విషయం, తే 14 నాటి మీ లేఖ (ప్రతిజత చేయబడినది)

మీరు యెవ్వరి విషయమై రాయుచున్నారో, ఎవ్వరికి చెల్లించవలసినదిగా రు 70లు (అక్షరాలా డెబ్బది రూప్యములు) మేము ప్రత్యేక మనియార్డరు పొందామో, ఆ శ్రీ మూర్జాలాలుగారెవ్వరో యీ ఆఫీసులో ఎవరికీ తెలియదు.

దానినటుంచి శ్రీ మూషికవాహనరావుగారికి ఆరు మాసముల జీతము ఇంకా బకాయి ఉన్నదని మాకు తెలియపరచవచ్చునా? పేర్ల విషయంలో యేదేనా పొరబాటు జరిగిందేమో పరిశీలించగలరా?

(సం) సుంకర సూర్యారావు.
డైరెక్టరు ఆంధ్రరాష్ట్ర పోస్టల్‌శాఖ.
హైదరాబాద్.



దంత వైద్యం;
దంతి వైద్యం

7

ప్రైవేట్

హైదర బాదర,
జూలై 21

ప్రియమైన సూరియారావ్‌జీ

ఆ ప్రత్యేక మనియార్డర్ మే మూర్జాలాల్ అని వుంది. శ్రీ మూషిక్ వాహన్‌రావ్ గురించి ఆఫీసర్ హోదాలో అయనగార్ని స్వయంగా ఒక చిట్టీ రాయమనిచెప్పి శ్రమ పుచ్చుకోగలిగితే నేను బహుత్ కృతజ్ఞత గలిగి ఉంటాను

ఆప్కా దోస్త్
బిహారీ.

8

డైరెక్టర్ కార్యాలయం
ఆంధ్రరాష్ట్ర ప్రధాన పోస్టాఫీస్
హైదరాబాద్.
1 ఆగస్టు 1968

మహా ఘనత వహించిన తంతెతపాలాశాఖామాత్యుల పాదపంకేరుహంబులకు —

మ. ఘ. వ. అమాత్యమణీ

స్టేట్‌బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచిలో మిస్టర్ మార్జాలాల్‌కు పే చెయ్యవలసిందిగా గ్రాంటుకాబడిన సెవెన్టీ రూపీస్ యం. వో. ద్వారా వచ్చి అక్కడే పండుకొని ఉన్నదని నా ఆఫీసుకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. ది సెడ్ మిస్టర్ లాల్ యీ మా ఆఫీసుకు సంబంధించినవాడుగా అప్లైడ్ చేయబడి వున్నది. మా డిప్యూటీ కేషియర్ మిస్టర్ మూషికవాహన్రావుకు జూన్ నెల జీతం రావలసిన పే ఇంకనూ ముట్టనందున నేమ్స్ విషయంలో యేదో మిస్టేక్ జరిగి ఉంటుం

దని నా డౌట్. తమరు సావధానులై యీ దిఫికల్టీని ఎగ్జామిన్ చేసి ఇఫ్ నెసెసరీ కరెక్టు చెయ్యగలరని వా బిలీఫ్.

మ. ఫు. వ మహాత్మా
ఐ బెగ్ టు రిమైన్
యువర్స్ మోస్ట్ ఒబిడియెంటీ
(సం.) యస్. యస్. రో

## 9

రిఫ. 15/ 24సిసి/24375.

జెక్నికలోపసంఘ కార్యాలయం,
రాష్ట్ర ప్రధాన పోస్టాఫీసు
హైదరాబాదర.

జిల్లా పోస్టుమాస్టర్గార్కి,
పినాకిని.

అయ్యా :

విషయం : రిపేరు

ఇందుమూలంగా, శ్రీ రాష్ట్ర పోస్టాఫీసు టెక్నికలోప సంఘంవారు, పినాకినీ జిలా కేంద్ర పోస్టాఫీసు వారిని, గత ఆగస్టు తే 20 రిపోర్టు ప్రకారం తంబిరెడ్డిపాళెం పోస్టాఫీసును తణిఖీ చేయవలసిందిగాను అపటి పరిస్థితిని నిర్మూలించుటకు అగు ఖర్చును అంచనావేసి పంపవలసిందిగాను కోరడమైనది.

(సం) హనుమాన్లు,
రాష్ట్ర తంతెతపాలాశాఖ ఛీఫ్ ఇంజనీరు,
హైదరాబాదర.

## 10

జిల్లా పోస్టాఫీసు,
పినాకినీ నగరం,
14 ఆగస్టు 1963.

సబ్ పోస్టు మాస్టరుగార్కి,
తంబిరెడ్డి పాళెం,

అయ్యా :

అత్యవసరం

విషయం : రిపేర్లు

వచ్చే గురు శుక్రవారాల్లో తంతె తపాలాశాఖ

## తల్లీ - బిడ్డ



టెక్నికలోప సంఘంవారి హుకుం ప్రకారం మీ ఆఫీసు తణిఖీ చేయబడునని జిల్లా పోస్టుమాస్టరు గారిందు మూలంగా మీకు తెలుపుతున్నారు. మీ 3ప/3ప/25 తే 5-4-1965 ది మెమోలో మీరు మనవి చేసుకొన్న రిపేర్లు శ్రీ హరిహరగుప్త, శ్రీ పంచాపికేశంగార్లచే మొదలుపెట్టబడును.

(సం) పింజారి బ్రహ్మండంరెడ్డి
జిల్లా తంతెతపాలాశాఖ అధికారి బదులు.

## 11

గ్రామ్ - ఎక్స్‌ప్రెస్.
డైరెక్టరు, పి ఓ, పినాకినీ.
మార్జాలాల్ అపాయింటెడ్, తంబిరెడ్డిపాళెం.
మూషిక్ ఎక్స్‌ట్రా పే శాంక్షన్డ్ - సెక్రటరీ,
పి. అండ్. టి. దహిలీ.

[సుప్రసిద్ధ ఇటాలియన్ రచయిత ఎమిలోద మార్చ (1852 - 1901) కథకు అనుసరణ]



## తెలిసినవిషయం తెలియనివివరం

### బడ్జెట్టు

"మీ అమ్మాయికి పెళ్ళటగదా ఎంత బడ్జెటు వేసారు?" - ఈ విధంగా ప్రశ్నించడం మనం వింటూనే వున్నాం. బడ్జెటు' అనేది రాబడి, ఖర్చు అంకెలను తెలియ జేయునదనేది స్పష్టంగా కనిపించుతుంది.

ఇండియాలోని మొదటి బడ్జెటు 150 సం లకు పూర్వం (1859 సం ఫిబ్రవరి 2) జేమ్సువిల్సన్ అనే ఆర్థిక నిపుణినిచేత సమర్పించబడింది ఆ సంవత్సరం పన్నులు వేయటం-వసూలుచేయటం మొ॥ వాటికి తగిన పద్ధతులు నిర్ణయించబడ్డాయి.

1857 లో సాగిన మొదటి స్వాతంత్ర్య పోరాటం మూలంగా ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్ట స్థితికిచేరింది. ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయటానికి కనింగ్ కార్యనిర్వాహక సభలో వారి మెంబరుగా వుంటూ వుండిన విల్సన్ మొట్టమొదటి సారిగా ప్రత్యక్ష పన్నులను యేర్పాటు చేసాడు. తన విధి సిద్ధాంతాన్ని పరిశీలించటానికి భారతదేశాన్ని ఆయన ఒక పరిశోధనా శాలగా ఉపయోగించుకున్నాడు రాబడి పన్ను. పొగ చుట్టలమీద పన్ను ఆయన ద్వారానే మొటమొదటి సారిగా అమలులోనికి వచ్చాయి. చార్టర్డు బ్యాంకు యీయన ద్వారానే ప్రారంభించబడింది. కలకత్తాలోవుండే దీని కేంద్ర కార్యాలయంముందు విల్సన్ శిలా విగ్రహం వుంది

భారతదేశానికి స్వతంత్రం అప్పగించిన తరువాత 1946-47 బడ్జెటుని తయారుచేసి, సమర్పించిన ఆర్థికమంత్రి లియాకత్ అలీఖాన్ (అప్పుడు మధ్యంతర మంత్రివర్గం వుంది.) స్వతంత్రభారత్ యేర్పడిన తరువాత మొదటి బడ్జెటును సమర్పించినవారు శ్రీ ఆర్. కె. షణ్ముగం శెట్టియార్. ఇండియా డొమినియన్ ఆఖరి బడ్జెటును సమర్పించినవారు జాన్ మత్తాయి ఇండియా రిపబ్లిక్‌గా ప్రకటించిన తరువాత మొదటి బడ్జెటును సమర్పించినవారు కూడ ఇతడే. దేశ్‌ముఖ్ 5 బడ్జెటులను, టి. టి. కె. 2 బడ్జెటులను (తిరిగి ఆర్థికమంత్రి కాకపూర్వం), నెహ్రూ ఒక బడ్జెటును సమర్పించారు మురార్జీదేశాయి 1959-60సం లో సమర్పించిన బడ్జెటు మొదటి సోషలిస్టుబడ్జెటు అని పిలవబడింది. టి.టి.కె తిరిగి పదవిలోనికి వచ్చిన తరువాత బడ్జెట్‌ను తిరిగి సమర్పించటం జరిగింది.

దేశ్‌ముఖ్ ఆర్థిక మంత్రిగానున్న కాలంలో బడ్జెటు వివరాలు అది సమర్పించక పూర్వమే బయటపడ్డాయి దీని సందర్భంగా అనేకమంది అరెస్టు చేయబడ్డారు. విచారణ కొనసాగింది. అటు తరువాతనే బ[illegible]లు అచ్చువేసే యంత్రాన్ని రాష్ట్రపతి భవనంనుండి ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యాలయానికి మార్చబడింది.

సాక్షి